క్లుప్తంగా

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈవో అశోక్

ఆసిఫాబాద్‌అర్బన్: ఎస్టీయూ రాష్ట్రశాఖ 2024 నూతన క్యాలెండర్‌ను సోమవారం సంఘం నాయకులతో కలిసి జిల్లా కేంద్రంలో డీఈవో అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిలో జరుగనున్న పదో తరగతి పరీక్షల ఫలితాలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో ఉదయ్‌బాబు, సంఘం ప్రతినిధులు నాగరాజు, శ్రావణ్, వినోద్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఐఈవో శంకర్

ఆసిఫాబాద్‌అర్బన్: ఇంటర్మీడియెట్ విద్యా వ్యవస్థలో విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు, నాణ్యమైన విద్య అందించాలని డీఐఈవో నైతం శంకర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో టీజీజేఎల్‌ఏ 2024 క్యాలెండర్‌ను సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సంఘం ప్రతినిధులు శ్రీనివాస్, నవీన్‌రెడ్డి, సునీల్, చంద్రయ్య, కుత్బుద్దీన్, ఇందారపు బాలకిషన్, సంతోష్, రాజమౌళి, కిరణ్, సరిత పాల్గొన్నారు.

అధిక కాలుష్యం వ్యాప్తి చేసే వాహనాల గుర్తింపు


తనిఖీ చేస్తున్న పోలీసులు

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా ఎస్పీ సురేశ్‌కుమార్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా అధికంగా కాలుష్యం వ్యాప్తి చేసే వాహనాలను గుర్తించి వాటి సైలెన్సర్‌లను తొలగించారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఎస్సైలు మహేందర్, రాజేశ్వర్‌లు తనిఖీలు నిర్వహించారు.

తాండూర్ మండల టీఎస్ యూటీఎఫ్ కార్యవర్గం

బెల్లంపల్లి(తాండూర్): తాండూర్ మండల టీఎస్ యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో సోమవారం కొత్త కమిటీని ఎంపిక చేశారు. టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ అధ్యక్షుడిగా బి.దేవదాస్, ఉపాక్షులుగా గోపి, కళావతి, ప్రధాన కార్యదర్శిగా అత్తే సుధాకర్, కోశాధికారిగా గడ్డం సంపత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చక్రపాణి హాజరై నూతన కమిటీని అభినందించారు. ఉపాధ్యాయ సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేత 'కోటపల్లి'

కోటపల్లి: మండలకేంద్రంలో ఆలూరి సత్తయ్య స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ విజేతగా కోటపల్లి జట్టు గెలుపొందింది. గెలుపొందిన కోటపల్లి జట్టుకు రూ.15వేల నగదుతో పాటు బహుమతులను మాజీ జెడ్పీవైస్ చైర్మన్ మూలరాజిరెడ్డి అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన కోటపల్లి బీ జట్టుకు రూ.8వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కేవీ ప్రతాప్, మహేశ్‌ప్రసాద్, నీల మనోహర్, పాగుల సతీశ్, సుకేందర్, సంపత్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పెద్దపీట

భీమారం/చెన్నూర్: ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పెద్దపీతం వేస్తుందని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. భీమారం మండల కేంద్రంలో విద్యాశాఖ కృషితో రూ.31లక్షలతో నిర్మించిన మానవ వనరుల కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెన్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న కాకా వెంకటస్వామి స్మారక క్రికెట్ పోటీలు ముగియగా, ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మెప్మా ఆర్పీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు ఆర్పీల సంక్షేమ సంఘం నాయకురాళ్లు భూమక్క, జువ్వాజి రేణుక తెలిపారు.


దహెగాం: శోభాయాత్రలో కోలాటం ఆడుతున్న మహిళలు


కెరమెరి: ఎల్‌ఈడీ స్క్రీన్‌పై శ్రీరామ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న మహిళలు


ఆసిఫాబాద్‌అర్బన్: దీపాలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న మహిళలు

మార్మోగిన రామనామం!


కెరమెరి: శోభాయాత్ర నిర్వహిస్తున్న మహిళలు


లింగాపూర్: ర్యాలీలో పాల్గొన్న సినీనటుడు అభినవ్ సర్దార్

అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లాలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ గణేశ్‌మందిర్ నుంచి రామ భక్తులు జన్కాపూర్ రామాలయం వరకు రాముడి చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించారు. కేశవనాథస్వామి ఆలయం, గణేశ్‌మందిర్, హనుమాన్‌మందిర్, పండరినాథ ఆలయం, సాంబశివ మందిర్, మండలంలోని బాబాపూర్ హనుమాన్ ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలు వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి దీపాలతో శోభాయాత్ర నిర్వహించారు. మండల కేంద్రాల్లోని ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. దహెగాంలోని శివాలయంలో శ్రీరాములవారి విగ్రహాలకు అభిషేకం నిర్వహించి హారతి ఇచ్చారు. కెరమెరిలోని శివాలయంతో పాటు కౌటాలలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తులు ఎల్‌ఈడీ స్క్రీన్‌పై వీక్షించారు. పెంచికల్‌పేట్ మండలంలోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. బెజ్జూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలు జైశ్రీరామ్ నామస్మరణతో మారుమోగాయి. రెబ్బెన మండలం గోలేటి టౌన్‌షిప్‌లోని కోదండ రామాలయంతో పాటు మండల కేంద్రంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. జైనూర్‌లో శ్రీరాముల వారి చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించారు. లింగాపూర్ మండలకేంద్రంలోని హనుమాన్ ఆలయం నుంచి జగదాంబదేవి ఆలయం వరకు గిరిజనులు సంప్రదాయ నృత్యాలతో బోనాలు ఎత్తుకొని ఊరేగింపు నిర్వహించారు.


కౌటాల: రామాలయంలో పూజలు చేస్తున్న యువతి


కౌటాలలో బైక్ యాత్ర చేస్తున్న భక్తులు


దహెగాం: శోభాయాత్ర ప్రారంభిస్తున్న అర్చకుడు


రెబ్బెన: గోలేటి టౌన్‌షిప్‌లోని కోదండ రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


దహెగాం: శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న మహిళలు


కౌటాల: రామాలయంలో స్క్రీన్‌పై వీక్షిస్తున్న భక్తులు


పెంచికల్‌పేట్: ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


జైనూర్: సంప్రదాయ నృత్యం చేస్తున్న భక్తులు

కళాశాలలకు నిధులు విడుదల


ఆసిఫాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల

- జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు
- రూ.1,72,330లు మంజూరు చేసిన ప్రభుత్వం
- సరిపోవడం లేదంటున్న అధ్యాపకులు

ఆసిఫాబాద్‌రూరల్: సర్కారు కళాశాలల్లో మౌలిక వసతులు, తాగునీరు, మూత్రశాలలు తదితర అవసరాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. జిల్లాలోని 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 4,535 మంది విద్యార్థులు చదువుతున్నారు. కాగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఒక్కో విద్యార్థికి రూ.38ల చొప్పున మొత్తంగా రూ.1,72,330 నిధులు మంజూరయ్యాయి.

జిల్లాలో 11 కళాశాలలు..

జిల్లా వ్యాప్తంగా మొత్తం 48 కళాశాలలు ఉన్నాయి. ఇందులో ప్రైవేట్ కళాశాలలు 5, ప్రభుత్వ కళాశాలలు 11, ప్రైభుత్వ సెక్టార్ కేజీబీవీ, గురుకుల, సొసైటీ కళాశాలలు 32 ఉండగా వీటిల్లో సుమారు 12 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీటిల్లో 11 ప్రభుత్వ కళాశాలలకు తరగతి గదులు శుభ్రం చేయడం, చాక్‌పీస్‌లు, మూత్రశాలల నిర్వహణ, మంచి నీరు, స్టేషనరీ, చీపుర్లు, గదుల్లో దీపాలు, ఫ్యాన్లు నిర్వహణ ఖర్చుల కోసం రూ.1,72,330 విడుదల చేశారు. కళాశాలల్లో మొదటగా పనులకు ఖర్చు చేసిన అనంతరం తగిన రశీదులతో నిధులు పొందాల్సి ఉంటుంది.

సౌకర్యాలకు మరిన్ని నిధులు కావాలి..

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు కళాశాలలకు సరిపోవడం లేదని సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లు పేర్కొంటున్నారు. ఒక్కో విద్యార్థికి రూ.38 చొప్పున విడుదల చేస్తున్నారు. ఈలెక్కన 250 నుంచి 300 మంది ఉన్న కళాశాలలకు రూ.12 వేల లోపే నిధులు అందుతున్నాయి. ఇవి విద్యార్థుల బోధనకు అయ్యే ఖర్చులకు కూడా సరిపోవడం లేదని అధ్యాపకులు పేర్కొంటున్నారు. దీనికి తోడు సైన్స్ విద్యార్థులకు ల్యాబ్, చార్టులకు సొంత డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుందంటున్నారు.

ప్రత్యేక నిధులివ్వాలి

రాష్ట్ర ప్రభుత్వం కళాశాలల నిర్వహణకు ఒక్కో విద్యార్థికి ఇచ్చే రూ.38లు ఏమాత్రం సరిపోవడం లేదు. మరిన్ని నిధులు మంజూరు చేస్తే విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

- శంకర్, డీఐఈవో

అనుమతులు లేని యూటర్న్ మూసివేయాలి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యూత్ సభ్యులు

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద అనుమతులు లేని, ప్రమాదకరంగా ఉన్న యూటర్న్‌ను శాశ్వతంగా మూసివేసి ప్రమాదాలకు చెక్‌పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సోమవారం జమాయిత్ క్లబ్ యూత్ సభ్యులు జిల్లా కలెక్టర్ బోర్కడె హేమంత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సభ్యులు మునావర్‌ఖాన్, షేక్ సలీం, మోహిన్, నాసర్, కిజర్, మోసిన్‌లు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బెల్లంపల్లి(తాండూర్): ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం తాండూర్ మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. తంగళ్లపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలు జరిగాయి. ఉపన్యాస పోటీల్లో విశ్వభారతి ఉన్నత పాఠశాల విద్యార్థి విశ్వతేజ, వ్యాస రచన పోటీల్లో తంగళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కావ్య ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. వీరికి ఈ నెల 23న మంచిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో బహుమతి ప్రదానం చేయనున్నారు. కార్యక్రమంలో విద్యాసాగర్, ప్రకాష్, నరేందర్, మండల నోడల్ అధికారి మల్లేశం, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి

బెజ్జూర్: జల్ జంగల్ జమీన్ కోసం నిజాం ప్రభుత్వంతో పోరాడిన కుమురంభీం విగ్రహాన్ని మండల కేంద్రంలో ఆవిష్కరించనున్నట్లు ఆదివాసీ మండల జేఏసీ ప్రధాన కార్యదర్శి కోర్తె తిరుపతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 24న మండల కేంద్రంలో కుమురంభీం విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ఆదివాసీలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఆదివాసీ నాయకులు తొర్రెం బాణయ్య, వెంకట్ రావు, తలండి రాము, తలండి మదునయ్య పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిత్రాలు





కెరమెరి: మండలంలోని మోడి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సోమవారం విద్యార్థినులు శ్రీ రాముని ప్రాణప్రతిష్ఠ నిమిత్తం శ్రీరాముడు, ఆంజనేయ స్వామి చిత్రాలను ముగ్గుల రూపంలో గీసి ఆకట్టుకున్నారు. శ్రీ రాముని ప్రాణప్రతిష్ఠ, చరిత్ర గురించి విద్యార్థినులకు ఎస్‌వో మీనా కుమారి, టీచర్లు వివరించారు.

పూలే దంపతులు ఆదర్శప్రాయులు


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

వాంకిడి: మహాత్మ జోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతులు ఆదర్శప్రాయులని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని తేజిగూడ గ్రామంలో పూలే దంపతుల విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు పూలే దంపతుల అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పెంటయ్య, సరాండి సర్పంచ్ కమలాకర్, గ్రామ పటేల్ రాంచందర్, మాలి సంఘం జిల్లా అధ్యక్షుడు నగోషే శంకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి


పోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

కౌటాల: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చదువులో రాణించాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం గావుడే హన్మంతు అన్నారు. సోమవారం మండలంలోని ముత్తంపేట్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలోని విద్యార్థులకు పఠన పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. శీర్షా పాఠశాలకు చెందిన స్రవంతి జిల్లాస్థాయి పఠన పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీ ప్రకాశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా :
9010608462
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కొమురంభీం ఆసిఫాబాద్ :
తిరుపతి, ACO - 7997958206
సిర్పూర్ కాగజ్‌నగర్ : కె.సాయికుమార్, S.R. - 7672055661
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899